RNI-TELTEL/2017/72695

9 జూలై 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :124

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## పొలంలో నాట్లు వేసిన రాహుల్ గాంధీ..

- హర్యానాలోని సోనిపట్ లో రైతులతో మాటామంతీ
- హిమాచల్ ప్రదేశ్ వెళుతూ మధ్యలో ఆగిన కాంగ్రెస్ మాజీ చీఫ్
- గతంలో రాత్రంతా ట్రక్కులో ప్రయాణించిన రాహుల్



హైదరాబాద్(శుభ తెలంగాణ): సామాన్యుల కష్టాలను తెలుసుకునేందుకు జనంలోకి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు డు రాహుల్ గాంధీ ఈసారి రైతులను కలుసుకున్నారు. పొలంలో పనిచేస్తున్న

వివరాలు 2లో..



## పులి కడుపున పులే పుడుతుంది.. మీ బిడ్డగా సేవ చేస్తా

- ఇడుపులపాయ నుండి పాలేరుకు వైఎస్ షర్మిల
- ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ సేవలతో వైఎస్ పాలన తీసుకువస్తానని వ్యాఖ్య
- త్వరలో పాలేరులో పాదయాత్రను ప్రారంభిస్తానని వెల్లడి



వివరాలు 2లో..

## ఢిల్లీలో అవార్డులిచ్చి.. గల్లీలో కేసీఆర్‌ను తిడుతున్నారు

- అభివృద్ధి లేకుంటే వివిధ శాఖలకు అవార్డులు ఎందుకిచ్చారని ప్రశ్న
- తెలంగాణకు రావాల్సిన నిధులు ఇవ్వలేదని విమర్శ
- తెలంగాణ పథకాలను మోదీ కాపీ కొడుతున్నారని వ్యాఖ్య
- కోచ్ ఫ్యాక్టరీ అడిగితే వ్యాగన్ యూనిట్ ఇచ్చారని ఆగ్రహం



వివరాలు 2లో..

## నేను అలసిపోను... రిటైర్ కాను



- మొరార్జీ దేశాయ్ ఏ వయసులో ప్రధాని అయ్యారో తెలుసా? అని ప్రశ్న
- తనకు ప్రధానమంత్రి లేదా మంత్రి కావాలని లేదన్న పవార్
- వాజపేయి వ్యాఖ్యలను ఉద్ఘాటించిన శరద్ పవార్

వివరాలు 2లో..

## మాది తెలంగాణ కుటుంబ పార్టీ

- తెలంగాణ ప్రజలు తమ కుటుంబ సభ్యులన్న కేటీఆర్
- వారి అభివృద్ధికి తమ పార్టీ పాటుపడుతోందని వ్యాఖ్య
- 9 ఏళ్లలో చేసిన ఒక్క మంచిపనైనా మోదీ చెప్పి ఉంటే బాగుండేదని విమర్శ
- కేంద్ర ఏజెన్సీలను బూచిగా చూపితే భయపడబోమన్న మంత్రి



వివరాలు 2లో..

## వరుసగా రెండోరోజు నిలిచిన అమర్నాథ్ యాత్ర, చిక్కుకుపోయిన తెలుగువారు

- కొండచరియలు విరిగిపడటంతో జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారి మూసివేత
- యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంపుకు తరలింపు
- పంచతర్ణి ప్రాంతాల్లో చిక్కుకున్న 200 మంది తెలుగువారు



వివరాలు 2లో..

## ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సిసోడియా, ఇతరుల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

- మొత్తం 52.24 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్ చేసినట్లు వెల్లడి
- ప్రస్తుతం ఈ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న మనీష్ సిసోడియా
- బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఆప్ కీలక నేత



వివరాలు 2లో..

## కేసీఆర్ ను ప్రజలే బహిష్కరిస్తారు



- మోదీ కార్యక్రమాన్ని ఎందుకు బహిష్కరించారో బీఆర్ఎస్ నేతలే చెప్పాలి: కిషన్ రెడ్డి
- వరంగల్ వచ్చిన మోదీ
- రూ.6 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి మోదీ అంటూ కిషన్ రెడ్డి ప్రసంగం
- మోదీ కార్యక్రమానికి బీఆర్ఎస్ దూరంగా ఉందని ఆగ్రహం

వివరాలు 2లో..

## మోదీని ప్రపంచమే బాస్ గా గుర్తిస్తోంది..

### కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని రాలేదు?

- ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన మహానుభావుడు మోదీ అన్న బండి సంజయ్
- మోదీ వస్తే కేసీఆర్ కు కరోనా, జ్వరం వస్తాయని ఎద్దేవా
- సామాన్య కార్యకర్తనైన తనను ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ చేసిందని వ్యాఖ్య

వివరాలు 2లో..





# తెలంగాణలో అవినీతి లేని ప్రాజెక్టు లేదు

### కేసీఆర్ కి.. ఇది బీజేపీ ట్రైలర్ మాత్రమే : మోదీ

### కేసీఆర్ సర్కారు అవినీతి ఢిల్లీ వరకు పాకిందన్న ప్రధాని

- అవినీతి కోసం తెలంగాణ, ఢిల్లీ కలిసి పని చేయడం దౌర్భాగ్యమని విమర్శ
- కేసీఆర్ కుటుంబ అక్రమాలపై దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని వెల్లడి
- తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని
- తెలంగాణ ప్రజలందరికీ అభినందనలు చెప్పిన మోదీ
- రూ.6 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారిని నిర్మిస్తున్నట్లు వెల్లడి
- తనను తిట్టడమే బీఆర్ఎస్ పనిగా పెట్టుకుందన్న మోదీ
- అన్ని పదవులు కేసీఆర్ కుటుంబానికేనని విమర్శ
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మండిపాటు
- అవినీతి ఆరోపణలు లేని ప్రాజెక్టు ఒక్కటీ లేదని ఆరోపణ
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది నాలుగే పనులు..: ప్రధాని మోదీ సెటైర్లు
- తనను తిట్టడమే బీఆర్ఎస్ పనిగా పెట్టుకుందన్న మోదీ
- అన్ని పదవులు కేసీఆర్ కుటుంబానికేనని విమర్శ
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మండిపాటు
- అవినీతి ఆరోపణలు లేని ప్రాజెక్టు ఒక్కటీ లేదని ఆరోపణ

వరంగల్ (శుభ తెలంగాణ): చారిత్రక వరంగల్ కు రావడం సంతోషంగా ఉందని మోదీ తెలుగులో చెప్పారు . వరంగల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. బీజేపీకి రెండు సీట్లు ఉన్నప్పుడు ఒకటి గెలిచింది హనుమకొండలోనే అని గుర్తుచేశారు. 2021 వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ కు బీజేపీ ట్రైలర్ చూపించదన్న మోదీ... వచ్చే ఎన్నికల్లో సినిమా చూపిస్తుందని వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం గత 9 ఏళ్లుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్న మోదీ.. దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకమని చెప్పారు.గత 9 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం నాలుగే పనులు చేసిందన్నారు మోదీ. పొద్దున లేస్తే పడుకునే వరకు తనను, కేంద్రాన్ని తిట్టడమ పని అన్నారు. రెండోది కుంటుంబ పార్టీని పోషిచడం, మూడోది అర్థిక వ్యవస్థను నాశనం, నాలుగోది తెలంగాణను అవినీతిలో మునిగేలా చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అంటేనే అత్యంత అవినీతి ప్రభుత్వం

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
9 జూలై 2023
www.subhatelangana.in



# తెలంగాణలో అవినీతి లేని ప్రాజెక్టు లేదు

- మొదటి పేజీ తరువాయి

అని మోదీ ఆరోపించారు. తెలంగాణలో అవినీతి లేని ప్రాజెక్టు లేదని చెప్పారాయన. %బూబాజ% స్కామ్ గురించి అందరికీ తెలుసున్నారు. కేసీఆర్ అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని మోదీ వెల్లడించారు. దళితులను, బలహీన వర్గాలను కేసీఆర్ ప్రభుత్వం అణిచివేసిందని అన్నారు. కాంగ్రెస్ అవినీతి దేశమంతా, బీఆర్ఎస్ అవినీతి రాష్ట్రమంతా తెలుసునన్నారు మోదీ . వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ తుడిచి పెట్టుకుపోతాయని చెప్పారు. ఈ సభకును వచ్చిన జనాన్ని చూస్తుంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నమ్మకం కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు ప్రధాని మోదీ. హన్మకొండలోని బహిరంగ సభలో మాట్లాడిన మోదీ.. సీఎం కేసీఆర్, ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో.. నాలుగే నాలుగు పనులు చేశారంటూ.. వాటిని ప్రస్తావించారు. ఉదయం లేచింది మొదలు.. మోదీని తిట్టటమే పనిగా పెట్టుకున్నారని.. మిగతా ఏ పనులు చేయటం లేదంటూ చురకలు అంటించారు మోదీ

రెండో పనిగా కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని.. అన్ని పదవులు కేసీఆర్ కుటుంబానికే ఉన్నాయన్నారు మోదీ.

౧౧౧ మూడో పనిగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని.. మిగులు నిధులతో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణ చేశారన్నారు మోదీ

తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరకుపోయిందని.. ప్రతి పనిలోనూ అవినీతి జరుగుతుందని.. అవినీతి ఆరోపణలు లేని ప్రాజెక్టులు ఒక్కటి కూడా లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోదీ. వరంగల్ హన్మకొండ బహిరంగ సభ.. బీఆర్ఎస్ కు.. కేసీఆర్ కు ట్రైలర్ మాత్రమే అంటూ రాబోయే రోజుల్లో రాజకీయం ఎలా ఉండబోతుంది అనేది బహిరంగంగానే చెప్పేశారు మోదీ.

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి తీరతామని.. బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు ప్రధాని మోదీ..

## మోదీని ప్రపంచమే బాస్ గా గుర్తిస్తోంది..

# కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని రాలేదు?

**హైదరాబాద్** :ఏ మొహం పెట్టుకుని మోదీ తెలంగాణకు వస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. వేల కోట్ల రూపాయలతో రోడ్లను నిర్మించే మొహం పెట్టుకుని వచ్చారని, వరంగల్ లో కోచ్ ఫ్యాక్టరీని, టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేసే మొహం పెట్టుకుని
వచ్చారని, యువతకు ఉపాధి కల్పించే మొహం పెట్టుకుని వచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని రాలేదని ప్రశ్నించారు. ప్రపంచమే మోదీని బాస్ గా గుర్తిస్తోందని బండి సంజయ్ కొనియాడారు. ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన మహానుభావుడు మోదీ అని అన్నారు. తెలంగాణకు కేంద్రం ఏమీ చేయలేదని అంటున్న కేసీఆర్... ఈ సభకు వచ్చి మాట్లాడాల్సిందని అన్నారు. మోదీ వస్తే కేసీఆర్ కు కోవిడ్ వస్తుందని, జ్వరం వస్తుందని ఎద్దేవా చేశారు. ఒక సామాన్య కార్యకర్తనైన తనను బీజేపీ కార్పొరేటర్ ను చేసిందని, ఎంపీని చేసిందని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసిందని చెప్పారు. ఒకప్పుడు మోదీని దగ్గర నుంచి చూస్తే చాలని అనుకున్నానని... ఇప్పుడు ఆయన భుజం మీద చేయి వేసి బండి అని పిలిచే స్థాయికి చేరుకున్నానని అన్నారు. మోదీ భుజం మీద చేయి వేస్తే ఆ అనుభూతి ఎలా ఉంటుందో చెప్పలేనని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం కోసం అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ ను ప్రజలే బహిష్కరిస్తారు

**హైదరాబాద్** :ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ సభలో తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ప్రసంగించారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి.... ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. నీతి, నిజాయతీతో పనిచేస్తున్న వ్యక్తి మోదీ అని పేర్కొన్నారు. ఇవాళ్టి ప్రధాని కార్యక్రమాన్ని బీఆర్ఎస్ బహిష్కరించిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఎందుకు బహిష్కరించారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని నిలదీశారు. రైల్వే ఫ్యాక్టరీతో ఉద్యోగాలు ఇస్తున్నందుకు బహిష్కరించారా? ఐ
ఎరువుల ఫ్యాక్టరీ పెడుతున్నందుకు బహిష్కరించారా? అని ప్రశ్నాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు కేసీఆర్ ను తెలంగాణ ప్రజలే బహిష్కరిస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకే పొత్తు పెట్టుకున్న చరిత్ర ఉందని ఆరోపించారు. బీజేపీ ఎప్పటికీ బీఆర్ఎస్ తో కలవదని స్పష్టం చేశారు.

# నిరుపేదలకు జీవో నెంబర్ 58 రెగ్యులరైజ్ చేసి భరోసా కల్పించిన మహానుభావుడు కేసీఆర్





(**హైదరాబాద్** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు వారు నివసిస్తున్న ప్రాంతంలో ఆస్తి హక్కులను కల్పించడానికి %+ూ చీూ . 58 ఔ% 59 ద్వారా అవకాశం కల్పించగా దానిలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్ డివిజన్ల పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారికి %+ూ . చీూ% . 58 ద్వారా యజమాని హక్కుల ను కలిపిస్తూ అర్హులైన 228 మంది లబ్ధిదారులకు తహశీల్దార్ శ్రీ వంశీ మోహన్ , కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ , మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు జీవో నెంబర్ 58 ప్రకారం వారికి రెగ్యులరైజ్ చేసి జీవితంపై భరోసా కల్పించిన గొప్ప మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా 59 జి.ఓ కింద ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సైతం పొందారు అని. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న స్థల వివాదాలు సమస్యలో పేద మధ్య తరగతి కుటుంబాలు మరియు నివసిస్తున్న స్థలాలకు కూడా యాజమాన్య హక్కు లేకపోవడం ద్వారా పడుతున్న ఇబ్బందులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ నాయకత్వంలో ఇది ఒక గొప్ప అవకాశం కలిపించింది అని ఈ అవకాశాని వినియోగించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి కుటుంబాలలో కనిపిస్తున్నా సంతోషం మాటలో చెప్పలేనిదని తెలియజేసారు సంక్షేమం అంటే ప్రభుత్వం ఇచ్చే పథకాల సంఖ్య కాదు పేద కుటుంబాలలో కనిపించే ఆనందం అని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరుకు తెలంగాణ ప్రజల జీవన విధానంలో మెరుగైన జీవనాన్ని అందించడానికి చేపడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు శ్రీకాంత్, శ్రీనివాస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ అగ్రా స్పెషల్ చాట్ ప్రారంభించిన సర్పంచ్



చౌదరిగూడ గ్రామ పరిధిలో వెంకటాద్రి టౌన్షిప్ టీ చౌరస్తా లో న్యూ అగ్రా స్పెషల్ చాట్ నీ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ విచ్చేశారు వారికి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో బైరు విఘ్నేష్ గౌడ్, చెట్టి రాము,బైరు పాండు,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేను అలసిపోను... రిటైర్ కాను

ఎన్సీపీ అధినేత శరద్ పవార్ శనివారం రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు. తనకు 83 ఏళ్ల వయస్సు ఉండటంతో క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకోవాలని తన మేనల్లుడు అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అలసిపోనని, రిటైర్ కానని... కార్యకర్తలు తనను పని చేయాలని కోరుకుంటున్నారని కౌంటర్ ఇచ్చారు. 'మొరార్జీ దేశాయ్ ఏ వయసులో ప్రధాని అయ్యారో తెలుసా? నాకు ప్రధానమంత్రి లేదా మంత్రి కావాలని లేదు. కానీ ప్రజలకు సేవ చేయాలని మాత్రమే కోరుకుంటున్నాను' అని పవార్ అన్నారు. తనకు పనిచేసే శక్తి ఉందని చెప్పారు. నేను అలసిపోను... రిటైర్ కూడా కాను.. అని అటల్ బిహారీ వాజపేయి మాటలను పవార్ ఉద్ఘాటించారు. తనను రిటైర్ కావాలని చెప్పడానికి అజిత్ ఎవరు? నేను ఇంకా పని చేయగలను అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని మంత్రివర్గంలో అజిత్ పవార్, మరో ఎనిమిది మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు చేరిన వారం తర్వాత ర్యాలీ నిర్వహించారు. 53 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలలో దాదాపు 40 మంది ఎమ్మెల్యేల మద్దతు తనకు ఉందని అజిత్ పవార్ చెప్పడం గమనార్హం..

## ఆటో కార్మికులకు 200 యూనిఫార్మ్స్ పంపిణి



చిలకలూరిపేట :పట్టణంలోదివంగత నేతడా. వైయస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆటో కార్మికులకు 200 యూనిఫార్మ్స్ పంపిణి చేసి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని వీటితోపాటు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## పొలంలో నాట్లు వేసిన రాహుల్ గాంధీ..

- మొదటి పేజీ తరువాయి

రైతులు, రైతు కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. శనివారం ఉదయం హిమాచల్ ప్రదేశ్ కు బయలుదేరిన రాహుల్ గాంధీ.. హర్యానాలోని సోనిపట్ లోని ఓ పొలం వద్ద కారు ఆపి దిగారు. పక్కనే పొలంలో నాట్లు వేస్తున్న రైతులను పలకరించారు. ఆపై వారితో కలిసి కాసేపు నాట్లు వేశారు. ట్రాక్టర్ ఎక్కి కాసేపు పొలం దున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు కూడగట్టేందుకు రాహుల్ ఇలా వివిధ వర్గాల ప్రజలను నేరుగా కలుస్తున్నారు. ఇటీవల బైక్ మెకానిక్ గా కరోల్ బాగ్ ఏరియాలోని ఓ మెకానిక్ షాపులో స్క్రూడైవర్, పానా చేతబట్టిన రాహుల్ గాంధీ.. అంతకుముందు లారీ డ్రైవర్లతో కలిసి రాత్రంతా ప్రయాణం చేసిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం హిమాచల్ ప్రదేశ్ లోని షిమ్లాలో ఉంటున్న సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను కలుసుకోవడానికి వెళుతూ మధ్యలో ఇలా రైతులను కలుసుకున్నారు. రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీ నుంచి సిమ్లా వరకు రాత్రంతా ట్రక్కులో ప్రయాణించారు.

## ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సిసోడియా, ఇతరుల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా, ఆయన భార్య, మరికొందరు నిందితులకు చెందిన రూ.52 కోట్లకు పైగా ఆస్తులను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మనీష్ సిసోడియా, ఆయన భార్య సీమా సిసోడియాకు చెందిన రెండు ఆస్తులు, మరో నిందితుడు రాజేష్ జోషి (క్యారియట్ ప్రొడక్షన్స్ డైరెక్టర్), గౌతమ్ మల్హోత్రాకు చెందిన ఇతర స్థిరాస్తులను అటాచ్ చేయాలని తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసింది.

ఈ అటాచ్మెంట్లో రూ. 11.49 లక్షల విలువైన మనీష్ సిసోడియా బ్యాంక్ బ్యాలెన్స్లు, బ్రిండ్కో సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 16.45 కోట్లు) సహా రూ. 44.29 కోట్ల విలువైన చరాస్తులు కూడా ఉన్నాయి. మొత్తం అటాచ్మెంట్ విలువ రూ.52.24 కోట్లు అని ఈడీ తెలిపింది. ఈ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాను మార్చిలో ఈడీ అరెస్ట్ చేయగా, ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. బెయిల్ కోరుతూ గత గురువారం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం వ్యాపారులకు లైసెన్సులు మంజూరు చేసేందుకు 2021-22లో ఢిల్లీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రూపొందించిందని ఈడీ, సీబీఐ ఆరోపించాయి. దీనిని ఆప్ పార్టీ తీవ్రంగా ఖండించింది.

## వరుసగా రెండోరోజు నిలిచిన అమర్నాథ్ యాత్ర, చిక్కుకుపోయిన తెలుగువారు

భారీ వర్షాల కారణంగా అమర్నాథ్ యాత్ర వరుసగా రెండో రోజు నిలిచిపోయింది. జమ్ము - శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పహల్గాం, బల్తాల్ మార్గాల్లో యాత్రను నిలిపివేశారు. యాత్రికులు బల్తాల్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపులలో ఉండిపోయారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతాల్లో పదిహేను వందల మందికి పైగా భక్తులు చిక్కుకుపోయారు. ఇందులో 200 మంది వరకు తెలుగువారు ఉన్నారని తెలుస్తోంది.శనివారం ఉదయం కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో జమ్ము - శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ కారణంగా యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంపుల్లో ఉంచారు. ప్రతికూల వాతావరణం కారణంగా శు క్రవారం కూడా యాత్రను నిలిపివేశారు.

## ఢిల్లీలో అవార్డులిచ్చి.. గల్లీలో కేసీఆర్ను తిడుతున్నారు

**హైదరాబాద్** :తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎవరు వచ్చినా సీఎం కేసీఆర్ ను విమర్శిస్తున్నారని, ఢిల్లీలో అవార్డులు ఇచ్చి, గల్లీలోకి వచ్చి తిడుతున్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ సభలో ప్రధాని మోదీ అభివృద్ధి జరగలేదని విమర్శలు చేయడంపై మంత్రి స్పందించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగకపోతే వివిధ శాఖలకు అవార్డులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ కారణంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు.తెలంగాణకు నిధులు ఇచ్చామని ప్రధాని మోదీ చెప్పారని, అసలు తమకు రావాల్సిన నిధులనే ఆపేశారని ఆరోపించారు. రాష్ట్రంపై ప్రేమ ఉంటే రావాల్సిన నిధులను వెంటనే ఇవ్వాలన్నారు. నీతి ఆయోగ్ చెప్పినప్పటికీ డబ్బులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని మోదీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. తాము ప్రవేశపెట్టిన పథకాలను కాపీ కొడుతోందన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీని ఇవ్వాలన్నారు.తాము కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ అడిగితే, వ్యాగన్ యూనిట్ ఇచ్చారన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ద్వారా తెలంగాణకు రూ.20వేల కోట్ల నిధులు వచ్చేవని, ఇప్పుడు వ్యాగన్ ఫ్యాక్టరీ ద్వారా రూ.500 కోట్లు మాత్రమే వస్తాయన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ను ఇవ్వలేదన్నారు. బీజేపీకి ఈడీ, సీబీఐ ఉంటే తమకు తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకులుగా వాడుకున్నాయన్నారు. విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ కల్పించామని, విదేశాలకు విద్య కోసం వెళ్లేవారికి రూ.20 లక్షల సాయం అందిస్తున్నామన్నారు.

## మాది తెలంగాణ కుటుంబ పార్టీ

**హైదరాబాద్** :9 ఏళ్లలో యువత కోసం చేసిన ఒక్క మంచిపనైనా ప్రజలకు చెప్పి ఉంటే బాగుండేదని ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రధాని చేసిన విమర్శలపై ఆయన దీటుగా స్పందించారు. "కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ప్రజల 45 ఏళ్ల కల. గుజరాత్కు ప్రధాని రూ.20వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ ఇచ్చారు. ఇక్కడ రూ.520 కోట్లతో రైల్వే వ్యాగన్ రిపేర్ షాప్ పెట్టడం రాష్ట్ర ప్రజలను అవమానించడమే అవుతుంది" అని కేటీఆర్ అన్నారు. దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోదీ అని మండిపడ్డారు. కేంద్రం పరిధిలో 16 లక్షల ఖాళీలను మోదీ భర్తీ చేయలేదని, తెలంగాణలో 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపిన తమపై విమర్శలు చేస్తున్నారని విమర్శలు చేశారు. బిల్లులను ఆమోదించకుండా వర్సిటీల్లో ఖాళీల భర్తీని గవర్నర్ ఆపుతున్నారని, బిల్లులను అడ్డుకుంటున్న గవర్నర్కు ప్రధాని మోదీ ఒక మాట చెబితే బాగుండేదని సెటైర్లు వేశారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని అడ్డుకొని, అడవి బిడ్డల గురించి మాట్లాడటం ప్రధాని కపటప్రేమకు నిదర్శనమని విమర్శించారు. 15 వేల మంది స్థానికులకు ఉద్యోగాలిచ్చే బయ్యారం ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రధాని మాట్లాడలేదని దుయ్యబట్టారు. నల్ల చట్టాలతో 700 మంది రైతులను పొట్టనబెట్టుకున్న ప్రధాని వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "తెలంగాణ మా కుటుంబం.. రాష్ట్ర ప్రజలు మా కుటుంబ సభ్యులు. వారి అభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది" అని అన్నారు. కేంద్ర ఏజెన్సీల బూచిని చూపించి ప్రధాని చేసిన హెచ్చరికలకు మేం భయపడబోమని స్పష్టం చేశారు. తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రభుత్వంపై విమర్శలు చేయడం, అసత్యాలు మాట్లాడటం మోదీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు.

## పులి కడుపున పులే పుడుతుంది.. మీ బిడ్డగా సేవ చేస్తా

హైదరాబాద్ :పాలేరు ప్రజల సాక్షిగా... పాలేరు మట్టి సాక్షిగా... ఈ రాజశేఖరరెడ్డి బిడ్డ పాలేరుకు రాజశేఖరరెడ్డి గారి పాలనను అందిస్తానని మాట ఇచ్చిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. శనివారం ఉదయం ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకొని, అక్కడి నుండి పాలేరుకు వెళ్లారు. పాలేరులో వైఎస్ 74వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... త్వరలో పాలేరులో పాదయాత్రను ప్రారంభించి, ఇక్కడే ముగిస్తానని చెప్పారు. రైతులకు అండగా నిలబడతానని, ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టిస్తానని, పేద బిడ్డల ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీలతో దివంగత ముఖ్యమంత్రి పాలనను తీసుకు వస్తానని చెప్పారు. నేను మళ్లీ చెబుతున్నా.. రాజశేఖరరెడ్డి బిడ్డను.. పులి కడుపున పులే పుడుతుంది.. మీ బిడ్డగా మీకు నమ్మకంగా సేవ చేస్తానన్నారు. రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలన ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,800 కిలో మీటర్లు పాదయాత్ర చేశానని, త్వరలో మళ్లీ ఆ పాదయాత్రను పాలేరులో కొనసాగించి 4000 కిలో మీటర్లు పూర్తి చేసి ఇక్కడే ముగిస్తానన్నారు.

# భూ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చర్యలు



● రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్ లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58,59,76,118 కింద భూ క్రమబద్ధికరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణి లో నూతన ఆప్షన్ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీఓ 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు జీఓ 59 కింద లక్షలోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఓ 58 కింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్ లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జిఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. భూసమస్యల పరిష్కారం కోసం ధర్నాలో కొత్తగా ఐదు మాడ్యుయేషన్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో చేరిన నకిలీ సర్వే నెంబర్లు, డబుల్ సర్వే నెంబర్లు పరిష్కరించేందుకు మాడ్యుల్ తహసిల్దార్ లాగిన్ లో జత చేశామని, కంపెనీలకు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులుంటే సవరించే అధికారాన్ని కలెక్టర్ లాగిన్ లో అందించామని, ఆధార్ సీడింగ్ సమయంలో పొరపాటు వల్ల ఒకరి భూమి మరో వ్యక్తికి అనుసంధానమైందని, దీని నివారణకు తహసిల్దార్ లాగిన్ లో అవకాశం కల్పించామని తెలిపారు. నాలా కన్వేర్షన్ భూములు, ప్రభుత్వ భూముల్లో, ఇంటి జాగా లలో మిస్సింగ్ సర్వే నెంబర్లకు సర్వే నెంబర్ల కేటాయింపుకు మరియు ఏర్పాటు చేశామని, రైతు భూమిలో కొంత అమ్మినప్పుడు తన ఖాతాలో విస్తీర్ణం తొలగిపోలేదని, అలాంటి వాటిని సవరించేందుకు కలెక్టర్ లాగిన్ లో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

ఆర్.ఎస్.ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పైబి ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తిర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ జిఓ 58 కింద 19661 దరఖాస్తులు అందాయని, 4552 డిస్పోజ్ చేయడం జరిగిందని తెలిపారు. 59 కింద 13231 దరఖాస్తులు అందాయని, 118 కింద వచ్చిన 5802 దరఖాస్తులు అందాయని 4947 దరఖాస్తులను డిస్పోజ్ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలను చేపడుతామని,58,59,118 కింద రంగారెడ్డి జిల్లాలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వెంటనే పరిష్కరిస్తామని, ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిక్ జైన్, తిరుపతి రావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు వెంకటాచారి, సూరజ్, వేణుగోపాల్, తాసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడి సభ కు హాజరైన బిజెపి శ్రేణులు:-



**శుభ తెలంగాణ :** తొర్రూర్ మండలము లోని స్థానిక వెంకటపురము గ్రామము నుండి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేసిన వరంగల్ భారీ బహిరంగ సభ కు తొర్రూరు మండల వెంకటపురం నుంచి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది. బిజెపి తొర్రూర్ రూరల్ ప్రధాన కార్యదర్శి బి యాకన్నగౌడ్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సభ కు ప్రజలు స్వచ్ఛందం గా పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేశారు అని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కి ప్రధాని నరేంద్ర మోడీ చిత్త శుద్ధి తో క్రృషి చేస్తున్నాన అని తెలిపారు. రైల్వే వ్యాగన్ తయారి యూనిట్ కాజీపేట కేంద్రం గా మంజూరీ చేసి వేలాది మంది నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించారు, అని, తెలిపారు. నరేంద్ర మోడీ తోనె తెలంగాణ సమగ్రాభివృద్ధి సాద్యం అవుతుంది అని తెలిపారు. మోడీ కి తెలంగాణ ప్రజలు అండగా ఉండి మరిన్ని కేంద్ర నిధులు సాదించేలా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమం లో బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి కొండ యాకన్నగౌడ్, బొలగాని సుమన్, ఉప్పలయ్య, భరతయ్య, గ్రామ బిజెపి నాయకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన ఎస్ఐ ఉపేందర్ గారిని మర్యాదపూర్వంగా కలిసిన జర్నలిస్టులు....



**శుభ తెలంగాణ :**( ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో నూతంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ గారిని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య ఆధ్వర్యంలో స్థానిక జర్నలిస్టులు తుడుం రాజేష్, శెట్టి థామస్, చల్లా గోవర్ధన్, కొమిరె జనార్దన్, కిరణ్, కేదాస్ సుధాకర్, మహేందర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిచడం జరిగింది. అనంతరం ఎస్సై ఉపేందర్ గారు వారితో మాట్లాడుతూ ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే మాకు తెలియజేయాలని చిన్న పెద్ద ఎంతటి వారినైనా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు....

## ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి జాగాలు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తా...

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ చైర్మన్ వీ.ఎన్. రాజు ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం ఈనెల 10వ తేదీన ఎల్బీనగర్ చింతల్ కుంటలోని ప్రళవి గార్డెన్ లో జరిగే “మాట ముచ్చట” బ్రోచర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ అనేక సమస్యలను తమ దృష్టికి తెచ్చే జర్నలిస్టుల సమస్యలు కూడా తనకు తెలుసని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో అనేకమంది జర్నలిస్టులకు తాను ఇళ్ల స్థలాలు ఇప్పించానని.. జిల్లా పరిధిలో ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి జాగాలు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధి బృందం తనను మాట ముచ్చట కార్యక్రమానికి ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తాను తప్పకుండా జర్నలిస్టు కుటుంబాలతో కలిసి వాళ్ళ కష్టాలు బాధలు పంచుకుంటానని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## యాచారం సిఐ గా సైదాయ బాధ్యతలు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** యాచారం సీఐగా సైదాయ బాధ్యతలు చేపట్టారు.ఐ ఇక్కడ పనిచేస్తున్న లింగయ్య చౌటుప్పల్ ట్రాఫిక్ కు పంపడంతో ఆ స్థానంలో సైదాయను నియమించారు. ఈ సందర్భంగా యాచారం కార్యాలయానికి చేరుకున్న సైదాయ బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు గోపాల్, వెంకట నారాయణ, ప్రసాద్, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం డీసీపీ ఇబ్రహీంపట్నంకు వెళ్లి సీఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

## వంపుగూడ శ్రీ రేణుక ఎల్లమ్మ చతుర్ద కళ్యాణ మహోత్సవం.....

**కోరిన కోరికలను తీర్చి కొంగు బంగారం చేసే మహిమగల దేవత..**

**వంపుగూడ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ట్రెజరర్ ఎడ్ల రవి ప్రసాద్..**




**మేడ్చల్ జిల్లా, జూలై 8,(శుభ తెలంగాణ స్టేట్ స్పెషల్ న్యూస్ కరస్పాండెంట్ నరేష్ యాదవ్ )** కాప్రా మండల్ లోని వంపుగూడ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఆదివారం నాడు ఉదయం 8 గంటలకి జరుపుతున్నారు. కావున భక్తులందరూ పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని కళ్యాణాన్ని వీక్షించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కమిటీ ట్రెజరర్ ఎడ్ల రవి ప్రసాద్ మాట్లాడుతూ వంపుగూడ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవం ప్రతి ఒక్కరు వీక్షించి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందాలని కోరారు. వంపుగూడ శ్రీ రేణుక ఎల్లమ్మ ఎంతో మహిమగల దేవత అని కోరిన కోరికలను తీర్చి కొంగు బంగారం చేస్తుందని. అలాగే ఈ ఆలయం నిర్మించిన తరవాత అమ్మవారి నాలుగో కల్యాణోత్సవం జరుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ తమ మొక్కులను తీర్చుకొని అమ్మవారికి బోనం సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పి. బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు పి నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ ఎల్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆఫీస్ ముందు పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేసిన ట్రాన్స్ జెండర్



**శుభ తెలంగాణ :** మరిపెడ మండలం చింతల గడ్డ తండా కు చెందిన భూక్య సంజన అలియాస్ రాజేష్ (26) ట్రాన్స్ జెండర్ అతను తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్సై మొగిలి తాసిల్దార్ ఆఫీస్ కు రాగానే భూక్యా సంజన అలియాస్ రాజేష్ పెట్రోల్ మీద చల్లుకున్నాడు . ఎస్సై మొగిలి చాకచక్యంతో అగ్గిపెట్ట అతని వద్ద నుండి గుంజుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇలా ఎందుకు చూస్తున్నావ్ అని ఎస్ఐ అడగగా నాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డు ఇవ్వాలని, 10 లక్షల లోను ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని తెలియచేశాడు. సోమవారం తాసిల్దార్ తో మాట్లాడిస్తామని ఎస్సై తెలపడంతో శాంతించాడు భూక్య సంజన అలియాస్ రాజేష్..

# బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ రాష్ట్ర ఆడక్ కమిటీ సమావేశం.....



**హైదరాబాద్, జులై 8,(శుభ తెలంగాణ)** బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ రాష్ట్ర అడక్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నందు బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ రాష్ట్ర ఆడక్ కమిటీ సమావేశంలో కన్వీనర్ పోలె విష్ణు అధ్యక్షుతన జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు రాజ్యాంగ బద్ధంగా బహుజన న్యాయవాదులకు స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు సాధించడానికి, షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీ కులాలకు న్యాయవ్యవసలో సమూచితమైన గౌరవం, హోదా, పదవులు దక్కడం లేదని, 41ఎ సీఆర్పీసి ద్వారా నిందితులు తప్పించుకొని, పిర్యాదు దారులు, బాధితులు, న్యాయవాదులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టి, బీసీ మైనార్టీ వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయని, డబ్బు, హోదా, రాజకీయ పలుకుబడి ఉన్నోళ్లకు నేరాలు పురిగోలిపే అస్త్రంగా మారి, పోలీస్ స్టేషన్లు బహిరంగ వ్యాపారంగా మారిపోయినవని, న్యాయవాదులపై దాడులు చేస్తు హత్యలు చేసిన నేరస్తులకు 41-ఎ సీఆర్పీసి ద్వారా తప్పించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, న్యాయవాదుల ఆరోగ్య భీమా, పెన్షన్, ఇళ్ల స్థలాలు, మరణ భీమా, నామినేటెడ్ పదవులు, జడ్జిల నియామకాలు, బార్ అసోషియేషన్ నమోదు పీజులు, బార్ కౌన్సిల్ మెంబర్స్ షిప్ నమోదు పీజులు, మహిళా న్యాయవాదులకు నామినేటెడ్ పదవులలో తగిన రిజర్వేషన్స్ కలిపించాలని, భారత రాజ్యాంగ రక్షణకు సంబందించిన అంశాలను మరియు ఇతరాత్ర అంశాలను సాధించడానికి మరో అడుగు ముందుకు వేయడానికి బాస్ ముందుకోస్తున్నదని, పై అంశాలపై తీర్మాణం చేస్తు, ఈనెల 22 నాడు రాష్ట్ర కమిటీని ఎన్నుకొని భవిషత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తీర్మాణం చేశారని బాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడక్ కమిటి కో కన్వీనర్లు, మాదారం మంజులా దేవి, చందులాపురం భూపతి, ఆకుల బిక్షపతి, అరేకంటి శ్రీనివాస్, ఎర్ర కృష్ణ, నక్క యాదీశ్వర్, గోవర్ధన్, ఎమ్. రాము, పోతురాజు కిరణ్ మొదలైన సభ్యులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటన

**డోర్నకల్ శుభ తెలంగాణ :** సిరోలు మండలంలోని గోపతండ,ఉప్పరిగూడెం, తాళ్ల సంకిస, వస్త్రం తండా గ్రామాలలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన శాసనసభ్యుడు డిఎస్ రెడ్యా నాయక్. ప్రతి గ్రామంలో వాడ వాడకు, తండాలలోని గల్లి గల్లి తిరిగి పర్యటన చేసి వారి కష్టసుఖాలను తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని, తండాలను,గూడాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అని ఆయన అన్నారు. ప్రతి గ్రామాలలో మూడు లక్షల అయంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నెల రోజుల్లో ఇస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్. గ్రామ గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ దే అని కాబట్టి గ్రామాలలో ఓటు అడిగే హక్కు మాకే ఉందని ఆయన అన్నారు. మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని, రాజకీయాల్లో వచ్చింది సంపాదన కోసం కాదు ప్రజల సేవ చేయడానికి అని అన్నారు. నేను చేసే ప్రజాసేవాళ్లను గుర్తించి నా బిడ్డ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవితకు ప్రజలు ఎంపీగా గెలిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవి నాయక్, మండల అధ్యక్షుడు తోట లాలయ్య,



జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్లు దొడ్డ గోవర్ధన్ రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, బిఆర్ఎస్ యువ నాయకులు గూగులోత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, లింగ్యా తండా సర్పంచ్ రామ్ లాల్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తిరుపతి రెడ్డి, లక్ష్మీ శంకర్, బానోత్ కళ్యాణి దేవేందర్, ఎంపీటీసీలు,గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు నాయకులు భూక్యా సరియ్య, పేర్ల గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి...

టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి...






**శుభ తెలంగాణ :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో కీర్తిశేషులు ఎలుగాని శరవయ్య గౌడ్ కుమారులు సుమన్ గౌడ్, భానుచందర్ గౌడ్, కిషోర్ గౌడ్ ల ఆధ్వర్యంలో కొంగరకలాన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంగరకలాన్ లో గవర్నమెంట్ భూములు చాలా ఉన్నా స్టేడియం లేకపోవడం బాధాకరం, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒక మంచి స్టేడియం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతిగళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ కొత్త హారికప్రవీణ్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకురుమ శివకుమార్, ఆదిభట్ల,తుర్కయాంజల్ మున్సిపల్ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్, కొత్తకురుమ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రశాంత్ కుమార్, మంకాల దాసు, మాజీ సర్పంచులు కొత్త యాదగిరి గౌడ్, శేఖర్, స్థానిక కాంగ్రెస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడి ఆధ్వర్యం లో ఘనం గా వైఎస్ఆర్ 74.వ జయంతి వేడుక

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని స్థానిక మున్సిపాలిటీ పట్టణము లో జరిగిన వైఎస్ఆర్ 74,వ జయంతి వేడుక సందర్భం గా,వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రుల లో దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉన్న ప్రాధాన్యత విశిష్టమైనది పలు సంక్షేమ పథకాల తో ప్రజల గుండెల లో నిల్చిన మహా నేత వైఎస్ఆర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులంతా ఢిల్లీ లోని కాంగ్రెస్,అధిష్ఠానం,చేత,నియమించబడి,పాలించినవారే. కాని రాజశేఖర్ రెడ్డి నియామకం ఇందుకు పూర్తి గా భిన్నమైనది. వై.యస్. రాజశేఖరరెడ్డి 2003 వేసవి కాలంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంబి లో రాష్ట్ర వ్యాప్తం గా చేవెళ్ల నుండీ పాద యాత్ర చేపట్టి ఇచ్ఛాపురం వరకు 1,647 కిలోమీటర్లు పర్యటించారని ఈ పాదయాత్ర వలన వ్యక్తి గతంగా వైఎస్‌కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి,దోహదపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన ను ముఖ్యమంత్రి గా నియమించితీరాల్సిన పరిస్థితి వచ్చింది. 2004 మే నెల లో జరిగిన 12,వ శాసన సభ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధించడం తో అప్పటికే పార్టీ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిన వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారని ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు పైనే,చేశారని,అన్నారు. రాబోయే ఎన్నికల లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చేందుకు కృషి చేస్తామని పాలకుర్తి నియోజక వర్గ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని డా.వైఎస్ఆర్ చివరి కోరిక మేరకు జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధి ని ప్రధానమంత్రిని చేసేందుకు కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతుల కు ఋణమాఫీ,ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇల్లు ఫీజు రీయింబర్స్‌మెంట్,మహిళల కు పావల వడ్డీ ఋణాలు,వయో వృద్ధుల కు,వికలాంగుల కు,వితంతువుల కు పెన్షన్ లు పెంపు,రేషన్ కార్డ్ లు పేదల కు ఉచిత గృహ,వ్యవసాయ విద్యుత్, ఉమ్మడి ఎపి ప్రజల కు 104,108,భారీ ప్రాజెక్ట్ లు,20 యూనివర్సిటీ లు తదితర పథకాల ను ప్రవేశపెట్టి పేదల ప్రజల గుండె లలో వైఎస్ నిలిచి పోయారని గుర్తు చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి,మేకల కుమార్,దీకొండ.మధు,వెంకటాచారి,వెంకట్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,సోషల్,మీడియా,కో-ఆర్డినేటర్,లు,కాసర్ల.రవి,గంధం.సతీష్,గిద్దె.అనిల్,కుమార్,సంతోష్,తదితరులు,పాల్గొన్నారు.

# ఐఏఎస్ రోనాల్డ్ రోస్ నీ కలిసిన వికలాంగుల సంఘాల బృందం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన రోనాల్డ్ రోస్ ఐఏఎస్ ని వివిధ వికలాంగుల సంఘాల బృందాలతో కలిసి వికలాంగుల సమస్యలను వివరించడం జరిగింది. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం, స్థానిక సంస్థలు, స్థానిక ప్రభుత్వాలు అంటే జిహెచ్ఎంసి లాంటి మున్సిపల్ సంస్థలు బాధ్యతగా వికలాంగుల కోసం స్వతంత్రంగా కార్యక్రమాల కోసం 5% బడ్జెట్ కేటాయించాలని, వికాసం విభాగాన్ని బలోపేతం చేయాలని జిహెచ్ఎంసి లో దాదాపు 150 కి పైన వికలాంగుల రిజర్వుడు పోస్టులను భర్తీ చేయాలని. జిహెచ్ఎంసి లో పనిచేసే వికలాంగ ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు, అనుకూల వాతావరణం కల్పించాలని,డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 5% కేటాయించాలని. జిహెచ్ఎంసి పరిధిలో అన్ని ప్రభుత్వ భవనాలు, ప్రజా ఉపయోగ పార్కులు, సులబ్ కాంప్లెక్స్ అన్ని అనుకూలంగా ఉండాలని. వికలాంగుల కోసం పని చేస్తున్న



అనుభవ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నల్గొండ శ్రీను వికలాంగుల నెట్ వర్క్ ఎన్ పి డి ఓ, టీవీహెచ్ఎస్ కిరణ్ గుత్తికొండ,బండ జగన్,జిహెచ్ఎంసి ఉద్యోగుల సంఘం నాయకులు, మహేశ్, ఇండియా క్రికెట్ క్యాప్టన్, టీవీహెచ్ఎస్ , మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ మెరుగు శివ కృష్ణ పాల్గొన్నారు.

# జోగిపేట్ పీజీ కళాశాలలో ఐదు కోర్సులు నడిపించాలి కాలేజ్ ఎత్తి వెయ్యద్దు

**గతంలో పీజీ ఐదు కోర్సులు ఉండేది ఇప్పుడు మాత్రం రెండు కోర్సులు ఉన్నాయి**

**మిగిలిన మూడు కోర్సులు మళ్ళీ పీజీ కోర్సులు ప్రారంభించాలనీ**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తరోకో**

**శుభ తెలంగాణ :** ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోల్ జోగిపేట డివిజన్ కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట్ పీజీ కళాశాల లో విద్యార్థులు లేరని సాకుతో గతంలో మూడు కోర్సులను ఎత్తివేయడం జరిగింది ఈ సంవత్సరం కూడా పీజీ కళాశాల ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారు ఇక్కడ నారాయణఖేడ్ జోగిపేట్ నర్సాపూర్ నుండి వచ్చి చదువుకునే పేద విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారు ఇది గుర్తించకుండా పీజీ కళాశాలలో కొత్త కోర్సులను తీసుకురానికి చేతగాని ప్రిన్సిపాల్ కళాశాలను ఎత్తివేయడానికి సిగ్గు లేదా అని అన్నారు కళాశాల ఎత్తివేత ఆలోచన మానుకొని అభివృద్ధి కోసం అందులో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించాలి గతంలో జోగిపేట్ పీజీ కళాశాలలో ఐదు కోర్సులు ఉండేవి అధ్యాపకులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి నుండి మూడు కోర్సులు తీసి నర్సాపూర్ కు కళాశాలకు పంపించడం జరిగింది ఎత్తివేసిన కోర్సులను యధావిధిగా మళ్లీ పున ప్రారంభించాలని అన్నారు కాలేజీలో కనీసం ప్రాక్టికల్స్ జరగకుండా విద్యార్థులు ఎగ్జామ్ రాసి ఫెయిలవడం జరుగుతున్న పరిస్థితి ఉంది వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వచ్చిన టీం మొత్తం కూడా విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు విద్యార్థులకు కళాశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు లైబ్రరీలో అర్హత లేనటువంటి వ్యక్తిని పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తు విద్యార్థుల దగ్గర అటెండెన్స్ ఫీజు పేరుతోనే 1000 రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది అడిగిన డబ్బులు ఇవ్వకపోతే హాల్ టికెట్లు ఇవ్వద్దని ఇంటర్నల్ ఎగ్జామ్ రాయని విద్యార్థులకు 1000 రూపాయలు తీసుకొని మార్పులు కలపడం జరుగుతుంది పీజీ జోగిపేట్ ప్రిన్సిపల్ చెప్పడం సరైనది కాదు కాబట్టి పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు

# హరివరఅఖండక్షేత్రంలో ఘనంగా పూర్వాభాద్ర నక్షత్ర పవమాన హోమం



**ఇబ్రహీం పట్నం, శుభ తెలంగాణ :** ఇబ్రహీంపట్నం సమీపంలో హరివరఅఖ%శీ%డక్షేత్రంలో దపూర్వాభాద్ర నక్షత్ర పవమాన హోమం, ప్రత్యేకంగా గోమాత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రం పూర్వాభాద్ర నక్షత్రం రోజున ప్రతీ నెల పవమాన హోమం నిర్వహించాలని సంకల్పం జరిగింది. గత ఆరు నెలలుగా కొనసాగుతుంది. ఈ హోమంలో భాగంగా గణపతి పూజతో పాటు, గో పూజ జరుగుతుందని తెలిపారు. లోక కళ్యాణార్థం, వీరపట్నం పరిసర ప్రాంతాలు సుభిక్షంగా, సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కా%శీ%క్షిస్తు ఇక్కడ 108 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సంకల్పం జరుగుతుందని అన్నారు . ఈ సంకల్పానుసారం గత కొన్ని సంవత్సరాల నుండి అందరూ దైవచింతన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం ఆంజనేయ దండకంతో పాటు భజనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని తారతమ్యాలు మరిచి, అందరిని బాగస్వాములను చేస్తూ త్వరలో పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణం చేసి ఈ ప్రా%శీ%త%శీ%తో పాటు ఈ రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు వచ్చేలా ఈ నిర్మాణం, నిర్వహణ జరుగుతుందని అఖండ ట్రస్ట్ వ్యవస్థాపకులు సదా వెంకట్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. శనివారం జరిగిన హోమంలో అఖండ క్షేత్ర నిర్వహికులు చందూ భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, అఖండ సభ్యులు శ్రీనివాస్, రమేష్, గోపాల్, చంద్రశేఖర్, శివ, సన్నీ, రాఘవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు ఘన స్వాగతం పలికిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప సభ వరంగల్ లో జరిగింది. విజయ సంకల్ప సభ హెలిప్యాడ్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీకి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఘన స్వాగతం పలికిన జరిగింది. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ ని భారత ప్రధాని నరేంద్ర మోడీ భుజం తట్టి కైసే డాక్టర్ సాబ్ అని పలకరించడం సంతోషదాయకం. అలానే సభ అనంతర ప్రత్యేక పూజలు చేయించిన రుద్రాక్ష మాలని మోడీ గారికి 3వ సారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని బహుకరించడం జరిగింది. దాన్ని మోడీ సెక్యూరిటీ సిబ్బందికి ఇవ్వకుండా తన దగ్గరనే పెట్టుకోవడం చాలా సంతోషం. అలానే ఈ సభ ద్వారా 6వేల 100 కోట్ల పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేయడం అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ తెలంగాణకి అభివృద్ధి పనులకి కేసీఆర్ కూడా వచ్చి ఉంటే గౌరవం ఉండేది రాష్టానికి ఇంకా మేలు జరిగేది. ప్రత్యేకించి రాజకీయ ఓనమాలు నాలాంటి ఒక డాక్టర్ వృత్తి నుండి రాజకీయ వృత్తికి వచ్చినప్పుడు రాజకీయాలు వేరు అభివృద్ధి వేర,ప్రభుత్వం వేరు,రాజకీయాలు వేరు,రాష్ట్ర అభివృద్ధి కొరకు మనం ఎవరినైనా కూడా కలవచ్చు అని నాలాంటి వాడికి చెప్పి నేడు తాను చెప్పిన పాఠాలను మర్చిపోయిన కెసిఆర్ ,గతంలో నేను టీఆర్ఎస్ ఎంపీగా ఉన్నప్పుడు కూడా కేవలం రాష్ట్ర భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కొరకు ప్రధానిని,కేంద్ర మంత్రులని అనేకసార్లు కలవడం జరిగింది. దాని ఫలితమే నేడు భువనగిరి పార్లమెంట్లో ఎయిమ్స్,కేంద్రీయ విద్యాలయం,పాస్పోర్ట్ కేంద్రం,చేతి వృత్తులకి భవనాలు,యాదాద్రికి ఎంఎంటీఎస్ రైళ్లు మరియు 400 కిలోమీటర్లు జాతీయ రహదార్లు రావడం జరిగింది. రాజకీయాలు వేరు ప్రగతి వేరు అని పదే పదే గతంలో మాకు చెప్పిన కెసిఆర్ విస్మరించడం రాష్టానికి ఎంతో నష్టం జరుగుతుందనీ అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ,
- ఆత్మీయంగా పలుకురించుకున్నారు
- 20 ఏళ్ల తర్వాత కలవడం ఆనందంగా పేరు పేరునా ఆత్మీయంగా పలకరించుకున్నరు.
- ఆనాటి అల్లరి, గడచిన రోజులు
- ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, జీవనోపాధి మార్గాలు అన్నీ పంచుకున్నారు

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 వ సంవత్సరం
లలో పదో తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలిసి తమ పేరు పేరునా ఆత్మీయంగా పలకరించుకున్నరు. ఈ పాఠశాల చరిత్రలో 20 సంవత్సరలో ప్రథమం అని విద్యార్థులు అందరూ ఆనందభాష్పాలతో పలకరింపులు చేశారు. విద్యార్థులు ఆనాటి అనుభవాలను ముందు మధురానుభూతులుగా చాలా సంతోషంగా గుర్తుకు తెచ్చుకుని మరీ మరీ ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని విద్యార్థులు తెలిపారు.

ఒకరినొకరు ఆత్మీయంగా పలుకురించుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్బంగా పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందర్నీ గుర్తు పెట్టుకొని, సమ్మేలానికి రావడం చాలా ఆనందదాయకమని అన్నారు. 20 ఏళ్ల క్రితం చేసిన అల్లరి, గడచిన రోజులు, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, జీవనోపాధి మార్గాలు అన్నీ పంచుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. పూర్వ విద్యార్థులలో ప్రస్తుతం సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డ్ నెంబర్లు, గవర్నమెంట్ ,ప్రైవేటు ఉద్యోగస్తులు ,బిజినెస్ లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్, గుంగల్ సర్పంచ్ గా ఇందిర , అయ్యవారిగూడ ఉపసర్పంచ్ మహేందర్,రాజు,శేఖర్,వెంకటేష్, కుర్షిత్,రాజు,ఇందిర,భాస్కర్,జెలెందర్ రెడ్డి,కలమ్మ,పుష్ప తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com